# Andhra Jyothi

## Maytas Infrastructure Investing 600cr

**Date: 06-02-2008 | Edition: Bangalore | Page: 6 | Source: Bureau | Clip size (cm): W: 10 H: 8**

**Clip: 1 of 1**


### మేటాస్‌లో ఇన్‌ఫినిట్ ఇండియా

# 600 కోట్ల భారీ పెట్టుబడి

హైదరాబాద్, ఫిబ్రవరి 5 (బిజినెస్‌బ్యూరో) : మౌలిక వసతుల రంగంలోని మేటాస్ ప్రాపర్టీస్ లిమిటెడ్‌లో రియల్ ఎస్టేట్ ప్రాజెక్టుల్లో పెట్టుబడులపై ఆసక్తి గల ఇన్‌ఫినిట్ ఇండియా ఇన్వెస్ట్‌మెంట్ మేనేజ్‌మెంట్ సంస్థ 600 కోట్ల రూపాయలు ఇన్వెస్ట్ చేయనుంది. ఇన్‌ఫినిట్ ఇండియా భారతదేశంలోని ప్రాజెక్టుల్లో పెడుతున్న భారీ పెట్టుబడి ఇదే. తూర్పు భారతంలోని ఒక రియల్ ఎస్టేట్ సంస్థలో 200 కోట్ల పెట్టుబడులకు ఇన్‌ఫినిట్ ఇటీవలే సంసిద్ధత ప్రకటించింది. హైదరాబాద్‌లో మేటాస్ సంస్థ చేపట్టిన ప్రధాన ప్రాజెక్టు మేటాస్ హిల్ కౌంటీలో ఈ నిధులు వినియోగించనున్నట్టు మేటాస్ సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది. మేటాస్ హిల్ కౌంటీ రెండో దశలో భాగంగా 90 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణం గల సెజ్. 2.8 చదరపు అడుగుల విస్తీర్ణం గల నివాస గృహాలు నిర్మించనున్నారు. చెన్నై, బెంగళూరు, నాగపూర్, విజయవాడ, విశాఖపట్టణం, కోచిల్లో రానున్న ఆరు మాసాల కాలంలో ప్రారంభించనున్న వివిధ ప్రాజెక్టులకు స్థల సేకరణకు కూడా ఈ నిధులు వినియోగించుకుంటామని మేటాస్ ప్రాపర్టీస్ లిమిటెడ్ సిఇవో కె.త్యాగరాజన్ ప్రకటించారు.